
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సిద్దిపేట
5
గురువారం 24 అక్టోబరు 2024

శ్రమించి.. సాధించారు



● మొదటి ప్రయత్నంలోనే గెజిటెడ్ ఉద్యోగాలు ● సత్తాచాటిన నంగునూరు మండల యువత

కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు..మహా పురుషులవుతారు.. అని ఓ సినీకవి అన్నాడు.. కృషి, పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరూపించారు ఆ యువతీ యువకులు.. వారంతా పేద, మధ్యతరగతి కుటుంబంలో పుట్టారు.. ఇంట్లో తల్లిదండ్రులు బీడీలు చుడుతూ, కూలీ పనులు చేస్తూ పిల్లలను చదివించారు. వారు కూడా పేదరికానికి భయపడలేదు.. కష్టాలకు తలవంచలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువును పూర్తి చేసి ఆ తర్వాత ఒక్కోమెట్టు ఎక్కుతూ ఉన్నత చదువులు పూర్తిచేశారు. ప్రైవేటుగా చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉన్నారు. పగలు, రాత్రి కష్టపడి చదువుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. తల్లిదండ్రుల కలలను నెరవేరుస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు.

7

రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోళ్లు

● సన్నాలకు ప్రత్యేక సెంటర్లు
● 48 గంటల్లో నగదు జమ
● 'ఆంధ్రజ్యోతి'తో జిల్లా పౌరసరఫరాలశాఖ మేనేజర్ ప్రవీణ్ కుమార్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): వానాకాలం ధాన్యం కొనుగోలుకు ఇప్పటి వరకు 124 సెంటర్లను ప్రారంభించాం. ప్రభుత్వం సన్నాలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనున్న నేపథ్యంలో సన్న, దొడ్డు రకాల కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

సన్నాలు, దొడ్డు రకాలను ఎంత మేరసేకరించనున్నారు.. ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తారా?

డీఎం: జిల్లాలో దొడ్డురకం 6.40 లక్షల మెట్రిక్ టన్నులు, 1.60 లక్షల టన్నుల సన్నాలు దిగుబడి వస్తుందని అంచనా. కొనుగోలు కేంద్రాలకు 3.30 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డురకం, 70 వేల టన్నుల సన్నాలు వస్తాయని అంచనా వేశాం. సన్నాల, దొడ్డు రకాలను సేకరించేందుకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.

బోనస్ చెల్లింపులో ఎలాంటి విధానాలను అమలు చేయనున్నారు.

డీఎం: సన్నరకాలకు బోనస్ చెల్లింపు ప్రత్యేకంగా ఉంటుంది. రైతుకు బ్యాంకు ఖాతాలో కనీస మద్దతు ధర చెల్లింపు, బోనస్ చెల్లించే ప్రక్రియ వేర్వేరుగా జరుగుతుంది. కాంటాలు చేసిన సన్నధాన్యం బస్తాలను ఎరుపు రంగు, దొడ్డు ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు గుర్తులు వేస్తాం. సన్నధాన్యం బస్తాలపై 6+6 ఇంచులతో 'ఎస్' ఆకారం, జిల్లా కోడ్ ఎస్‌డీ సెంటర్ కోడ్ ముద్ర వేస్తాం.

ఎన్ని రకాల సన్నాలను సేకరిస్తారు?

డీఎం: 33 రకాల సన్నాలను సేకరిస్తాం. సన్నాల గింజ పొడవు 6 ఎంఎం తక్కువ, వెడల్పు 2 ఎంఎం ఉండాలి. 2:5 నిష్పత్తిలో ఉండాలి. వివరాల ఫ్లెక్సీని కేంద్రాల వద్ద ఏర్పాటు చేస్తాం. ప్రతీ కేంద్రానికి గ్రెయిన్ కాలిపర్ (డయల్ మైక్రోమీటర్) యంత్రాన్ని రెండు రోజుల్లో అందిస్తాం. ఏఈవోలు జారీ చేసే టోకెన్‌పై ధాన్యం రకం, సంతకం, స్టాంప్ తప్పనిసరిగా ఉండాలి. కౌలుదారుడు అయితే కొనుగోలుకు ముందు ఏఈవో వద్ద కౌలు రైతు వివరాలు, వ్యక్తిగత బ్యాంకు వివరాలు నమోదు చేయించుకోవాలి. టోకెన్లు ఉంటేనే తూకాలు అవుతాయి.

రవాణా, గన్నీ సంచుల కొరత లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు?

డీఎం: రవాణాపరమైన ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. కోటి గన్నీ సంచులు అవసరం. ప్రస్తుతం 45 లక్షలు బస్తాలున్నాయి. రోజు లక్ష గన్నీ బ్యాగులు వస్తాయి. ఇప్పడి వరకు 5 లక్షల గన్నీ సంచులు అందించాం.

నగదు జమకు తీసుకుంటున్న చర్యలు?

డీఎం: గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300 ప్రభుత్వం ధర నిర్ణయించింది. గ్రేడ్ ఏ రకంలో ప్రభుత్వ నిబంధనల మేరకు సన్నధాన్యం ఉంటే వాటికి అదనంగా బోనస్ రూ.500 జమ చేసే అవకాశం ఉంటుం ది. అలాగే ధాన్యం విక్రయించిన రైతులు తప్పకుండా రశీదు పొందాలి. రైతులకు 48 గంటల్లో నగదు జమచేసేలా చర్యలు తీసుకుంటాం.

25 నుంచి పశుగణన

● వ్యవసాయశాఖ ఏడీ రమేశ్‌బాబు



గజ్వేల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పశుసంపద ఉత్పత్తి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా పశుగణన కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వ పాడి పశుసంవర్ధక శాఖ చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఈనెల 25నుంచి పశుగణన ప్రారంభిస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమేశ్‌బాబు పేర్కొన్నారు. గజ్వేల్ పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పశుగణనలో భాగంగా పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లు, గుర్రాలు, కుక్కలు, పిల్లులు తదితర 16 రకాల పెంపుడు జంతువుల వివరాలు సేకరించనున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ 4నెలలపాటు కొనసాగుతుందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తమ సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ వివరాలు సేకరించి డిజిటలీకరణ చేయనున్నట్లు తెలిపారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20వార్డుల్లో తమ సిబ్బంది మీనా, హాజీ, గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ వివరాలు సేకరించనుండగా, ఇందుకు పశుపోషకులు, ప్రజలు సహకరించాలని కోరారు.



మల్లన్నసాగర్ భూ నిర్వాసిత కాలనీ

గోస పట్టదా?

మల్లన్నసాగర్ భూ నిర్వాసితులను గత ప్రభుత్వం నిండా ముంచింది. ఇవ్వాల్సిన పరిహారం ఇవ్వకుండా.. కట్టుబట్టలతో గెంటేసింది. వాస్తవానికి నిర్వాసితులు ఇప్పటికీ అష్టకష్టాలు పడుతున్నారు. ఇచ్చిన హామీ మేరకు పరిహారం అందలేదు. ఇస్తామన్న హామీలు నెరవేరలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో తమ బాధలు తీరుతాయని ఆశగా ఎదురుచూస్తున్న వారి ఆశలు అడియాసలు అవుతున్నాయి. ఎన్నికలకు ముందు, ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత పలుమార్లు మల్లన్నసాగర్ బాధితుల పక్షాన మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి వారి కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

- గజ్వేల్, అక్టోబర్ 23 (ఆంధ్రజ్యోతి)

గతంలో మల్లన్నసాగర్ నిర్వాసితుల పక్షాన రేవంత్ దీక్ష
ప్రభుత్వం వస్తే న్యాయం చేస్తానని హామీ
ఏడాది అవుతున్నా.. సమీక్ష కూడా చేయని వైనం
కాంగ్రెస్ ప్రభ్వుతంపై నిర్వాసితుల గంపెడాశలు

2016-17లో మల్లన్నసాగర్ భూసేకరణ చేపట్టిన సమయంలో అందుకు వ్యతిరేకంగా ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఏటిగడ్డ కిష్టాపూర్, వేములఘాట్ వద్ద దీక్షలు చేపట్టారు. వారి కష్టాలను, బాధలను స్వయంగా తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా పలు వేదికల్లో, మీడియాతో మల్లన్నసాగర్ నిర్వాసితులకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఆయనే ముఖ్యమంత్రి కావడంతో తమకు న్యాయం జరుగుతుందని భావించగా, ఇప్పటి వరకు వారి సంక్షేమానికి ఎలాంటి చర్యలూ చేపట్టలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమీక్షా కరువు..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తోంది. మల్లన్నసాగర్ భూనిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం ఇప్పటి వరకు కనీసం సమీక్ష కూడా చేయలేదు. నిర్వాసితుల్లో ఎంత మందికి ఇళ్లు ఇచ్చారు. ఎంతమందికి ప్యాకేజీ అందింది. ఎంత పరిహారం పెండింగ్‌లో ఉంది. ఎంత మంది 18 ఏళ్లు పైబడిన వారికి ప్లాట్లు ఇవ్వాలి అన్న విషయాలపై సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా.. అలాంటి చర్యలు చేపట్టకపోవడంతో నిర్వాసితుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆరు నెలలుగా నిలిచిన రిజిస్ట్రేషన్లు

మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు ఆరు నెలలుగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సిద్దిపేట, గజ్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని

మిగతా 8వ పేజీలో...

అంబులెన్స్ లేక అష్టకష్టాలు!?

● అత్యవసర సమయాల్లో పక్క మండలాలపై ఆధారపడాల్సిందే
● మంత్రి పొన్నం దృష్టి సారించాలని వేడుకోలు

8

బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

● మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

8

చెట్లకొమ్మలు అడ్డవస్తున్నాయని.. బస్సు రద్దు

● అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం
● విద్యార్థులకు తప్పని తిప్పలు

8

నల్లబారుతున్న తెల్లబంగారం

● అకాలవర్షాలతో దెబ్బతింటున్న దూదిపూలు ● ఆందోళనలో రైతులు



చేర్యాలలో నలుపురంగులోకి మారిన పత్తికాయలు

చేర్యాల, అక్టోబరు 23, (ఆంధ్రజ్యోతి): అకాల వర్షాలు పత్తిరైతును ఆగమాగం చేస్తున్నాయి. పంట చేతికందే దశలో వర్షాలు కురుస్తుండడంతో తేమతో పత్తికాయ ముర్రిగిపోతుండటంతో పాటు విరగబూసిన దూది నల్లబారుతుంది. దూది కిందకు వాలి పొలంలోనే మొలకెత్తుతున్నది. పంట సాగుకు ఎకరాకు రూ.25వేల వరకు పెట్టుబడి పెట్టారు. పంట చేతికందే దశలో నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. పోని పత్తిని తెంపి ఇళ్లలో నిల్వచేసినా పాడైపోయి గిట్టుబాటు ధర రాదని అయోమయం చెందుతున్నారు. పత్తి కొనుగోలు చేపట్టేందుకు ప్రభుత్వం సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం మార్కెట్‌లో దళారులు తక్కువ ధరకు కొంటున్నారు. ఈక్రమంలో గిట్టుబాటు ధర కోసం వేచిచూసి నష్టపోయే కన్నా పచ్చి పత్తిఅయినా తక్కువ ధరకు అమ్ముకుందామని ఉపక్రమిస్తున్నారు. ప్రకృతి ఓ వైపు, దళారులు మరోవైపు రైతులను కుదేలుచేస్తున్నాయి. పంటనష్టం వాటిల్లుతున్న క్రమంలో ప్రభుత్వం సహాయం అందించాలని వేడుకుంటున్నారు.

పత్తి ఆరడం లేదు

- బీర్ల సిద్ధయ్య, చేర్యాల

పత్తికాయ నుంచి దూదిని వేరు చేద్దామనుకునేలోగా వర్షం కురుస్తుంది. ఆ తర్వాత పత్తి ఆరడం లేదు. ఇంట్లో నిల్వ చేసినా నల్లబారి దెబ్బతింటుంది. తక్కువ ధరకు అమ్మితే కనీసం పెట్టుబడులు కూడా రావు. కూలీలు కూడా దొరకడం లేదు.

తక్కువ ధరకు అమ్ముకున్నాం

- తరిగొప్పుల యాదగిరి, వీరన్నపేట

గిట్టుబాటు ధరకోసం చూస్తే పత్తి పాడైపోయి మొత్తానికే నష్టం వాటిల్లేలా ఉందని తక్కువ ధరకైనా పత్తిని విక్రయించాం. ఇంకా చేనులో పత్తి ఉన్నా కూలీలు దొరక్క, వర్షాలు కురుస్తుండటంతో తేమ ఆరిపోవడానికి సమయం పడుతుంది.

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలి

● కలెక్టర్ మనుచౌదరి



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

హుస్నాబాద్, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): ప్రయోగాత్మక బోధనతో విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి సైన్స్ కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించి మాట్లాడారు. ల్యాబ్ లను సద్వినియోగం చేసుకుని పాఠ్యాంశాలకు అనుగుణంగా ప్రయోగత్మాకంగా బోధన చేయాలని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి ల్యాబ్ త్వరగా ఏర్పాటు చేయాలని హెచ్ ఎం వెంకటయ్యను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, హెచ్‌ఎం వాసుదేవరెడ్డి ఉన్నారు.

హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లోని అరుంధతి గ్రామైక్య సంఘం కనకతార ప్రసన్న ఇండస్ట్రీస్ ద్వారా తయారు చేస్తున్న నాన్ ఓవెన్ క్లాత్ బ్యాగ్స్, బఫ్ ప్లేట్ల తయారీని కలెక్టర్ పరిశీలించారు. ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా నాన్ ఓవెన్ క్లాత్ బ్యాగ్స్ తయారీ బాగుందని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలకు కుట్టిన యూనిఫామ్స్‌కు రావాల్సిన బకాయిలను త్వరగా వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట డీఆర్డీవో జయదేవ్ ఆర్య, పలువురు ఉన్నారు.

శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలి

● డీజీపీ జితేందర్



డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీపీ

సిద్దిపేట క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో శాంతిభద్రలకు పెద్దపీట వేయాలని రాష్ట్ర డీజీపీ జితేందర్ జిల్లా పోలీసు అధికారులకు సూచించారు. బుధవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని సందర్శించి జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అనురాధ 2022, 2023, 2024 సంవత్సరాల్లో నమోదైన కేసులు, జిల్లాలో పోలీస్‌స్టేషన్లు, సిబ్బంది, సీసీ కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు తదితరాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీజీపీకి వివరించారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో సీసీ కెమెరాలు రిపేర్ అయితే తక్షణమే మరమ్మతులు చేయించాలని చెప్పారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని డీజీపీ గుర్తుచే శారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, సుమన్, యాదగిరి, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సార్లు..ఫీల్డ్‌లో ఉన్నారట!

● 10.30 గంటలు దాటినా కాలు పెట్టని అధికారులు, సిబ్బంది ● కార్యాలయ పనుల నిమిత్తం బయట ఉన్నామని సమర్థింపు ● బాధితులకు స్వాగతం పలికిన ఖాళీ కుర్చీలు



చిన్నకోడూర్ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు లేకపోవడంతో మ్యుటేషన్ కోసం ఎదురుచూస్తున్న వ్యక్తి



తొగుటలో ఖాళీగా దర్శనమిస్తున్న తహసీల్దార్ కార్యాలయంలోని కుర్చీలు



వర్గల్ తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో రిజిస్ట్రేషన్ కోసం వేచి ఉన్న ప్రజలు

జిల్లాలోని పలు తహసీల్దార్ కార్యాలయాలను బుధవారం ఉదయం పరిశీలించగా 10:30 గంటలు దాటినా కూడా కొన్ని కార్యాలయాలు తాళాలు తెరుచుకోలేదు. మరికొన్నింటిలో ఖాళీ కుర్చీలు స్వాగతం పలికాయి.. "టైం 11 కావొస్తుంది.. ఎవరూ రాలేదా?" అని అడిగితే "సార్లు ఆఫీసు పనిమీద ఫీల్డ్‌కు వెళ్లారు" అంటూ సిబ్బంది సమాధానం చెప్పారు. ఇలా ఒక్కో తహసీల్దార్ కార్యాలయంలో ఒక్కో తీరు సమాధానమే వచ్చింది తప్ప పూర్తిస్థాయి సిబ్బంది మాత్రం కానరాలేదు.

చిన్నకోడూరు తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు ధరణి ఆపరేటర్, జూనియర్, రికార్డు అసిస్టెంట్, వీఆర్ఏ, అటెండర్ మాత్రమే వచ్చారు. తహసీల్దార్, ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్ కొనుగోలు కేంద్రాల సందర్శనకు, సీనియర్ అసిస్టెంట్, మరో రికార్డ్ అసిస్టెంట్ ఆఫీస్ పని మీద ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారని చెప్పారు. మిగతా వారేమో 10.40 వరకు కూడా కార్యాలయానికి రాలేదు.

తొగుట తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 11.18 నిమిషాలైనా తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, ఆర్ఐ హాజరు కాలేదు. తహసీల్దార్ మాత్రం ఆర్డీవో కార్యాలయంలో ఉన్నానని చెప్పారు. నయాబ్ తహసీల్దార్ జన్మదినం ఉందని లేటుగా వస్తానని సిబ్బందికి చెప్పినట్లుగా తెలిసింది. పలువురు సిబ్బందికి సంబంధించిన కుర్చీలు ఖాళీగానే దర్శనమిచ్చాయి. ఇవేకాదు.. జిల్లాలోని సగం మండలాల్లో ఇదే పరిస్థితి. తహసీల్దార్ కార్యాలయాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు నెలకొన్నాయి. తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు ఫీల్డ్‌లో ఉండడం సహజమే. కానీ ఇతర సిబ్బంది కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూసుకోవడం కూడా వారి విధినిర్వహణలో భాగమని మరుస్తున్నారు.

-ఆంధ్రజ్యోతి నెట్ వర్క్, సిద్దిపేట జిల్లా, అక్టోబరు23



ఉదయం 10:35 గంటలైనా తెరుచుకోని బెజ్జంకి తహసీల్దార్ కార్యాలయం



10:40 దాటినా చిన్నకోడూర్ తహసీల్దార్ కార్యాలయం లో సిబ్బంది రాకపోవడంతో ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

GRAND RELEASE TODAY FROM 5pm ONWARDS



3డి తెలుగు వర్షన్

మహేశ్వరి కాంప్లెక్స్ - కొత్తపేట 5.00,7.00,10.00 | ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 9.15pm
లక్ష్మీకళ - మూసాపేట్ 6.30,9.40 | విజేత - బోరబండ 6.30,9.30

2డి తెలుగు వర్షన్

గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 6.15,9.30 | విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00

3డి హిందీ వర్షన్

రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

సుధ - శాలిబండ 6.00,7.00,8.30,9.30,11.00

3డి ఇంగ్లీష్ వర్షన్

వెంకటరమణ పద్మావతి 70 - కాచిగూడ 6.25,9.15
శ్రీసాయిరాం 70 ఎ/సి - మల్కాజ్‌గిరి 6.30,9.45

2డి ఇంగ్లీష్ వర్షన్

MOVIETIME ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 8.00,10.30

SONY PICTURES RELEASE THRU NVR CINEMA 9966963111

నేడే బ్రహ్మాండమైన విడుదల



మలయాళం వర్షన్

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00 | శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15 | తారకరామ - కాచిగూడ 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00 | వెంకటేశ్వర 70ఎంఎం ఎ/సి - తూప్రాన్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 11.00,9.00 | 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



NTR CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | రేపటి నుండి గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 1.45,9.30 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.30,7.40
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30pm | టివోలి - సికింద్రాబాద్ 11.00,7.40

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,6.15
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | లక్ష్మీకళ కాంప్లెక్స్ - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50am | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30pm | శ్రీదేవి మాల్ - హయత్‌నగర్ 10.40am

NTR CINEMAS

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00

మహేశ్వరి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15am | మెట్రో 70 - బహదూర్‌పురా
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్

MG MOVIES 9989522999

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

విజయవంతమైన 13వ రోజు





సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన కానుకగా నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.45,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

యూసుఫ్‌గూడ - యాకుత్‌పుర 12.30,3.30,6.45,9.45
ముద్ర - శాలిబండ 1.10,11.20

GLOBAL CINEMAS RELEASE

రెండు బైకులు ఢీకొని ఒకరి మృతి

కొడిపల్లి, అక్టోబరు(ఆంధ్రజ్యోతి) 23: ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కంచన్‌పల్లిలో బుధవారం ఉదయం జరిగింది. మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దుంపల్ల బాలకృష్ణ (21) ఎలక్ట్రీషియన్ పనిచేస్తున్నాడు. ఇదే క్రమంలో వెల్దుర్తి మండలంలోని మానెపల్లిలో పని నిమిత్తం తన మిత్రుడు జంగళ్ల భూమయ్య ద్విచక్రవాహనం నడుపుతుండగా బాలకృష్ణ వెనుక కూర్చొని వెళ్తున్నారు. అదే సమయంలో బైకుపై ఎదురుగా వచ్చిన అంకోళ పెంటయ్య బలంగా ఢీకొట్టడంతో బాలకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతడిని సూరారంలోని ఓ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు.

వాహనం ఢీకొని వ్యక్తి..


మహ్మద్ మియా(ఫైల్)

పాపన్నపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని వాహనం స్కూటీని ఢీకొట్టగా వ్యక్తి మృతిచెందాడు వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని యూసుఫ్‌పేటకు చెందిన రిటైర్డు పోస్టల్ ఉద్యోగి మహమ్మద్ మియా (62) పాపన్న పేట అంగడికి స్కూటీపై వచ్చి తిరిగి స్వగ్రామం వెళ్తున్నాడు. స్థానిక హాస్పిటల్ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కూతురు నిశ్చితార్థం జరిగిన మూడు రోజులకే మహమ్మద్ మియా చనిపోవడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి..

మునిపల్లి, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): సింగూరు ప్రాజెక్టులో చేపలు పట్టేందుకు వెళ్లి వల కాళ్లకు చుట్టుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ రాజేశ్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం సదాశివపేట మండలం మాలపాడు గ్రామానికి దాసరి దుర్గయ్య (51) చేపలు పట్టి జీవనం సాగిస్తుండేవాడు. రోజు మాదిరిగానే మంగళవారం సాయంత్రం చేపలు పట్టేందుకు సింగూరు ప్రాజెక్టులోకి వెళ్లి రాత్రి అయినప్పటికీ తిరిగి రాలేదు. బుధవారం అక్కడికి వెళ్లి చూడగా మునిపల్లి మండలం బుసారెడ్డిపల్లి గ్రామ శివారులో గల నీటిలో దుర్గయ్య మృతదేహం కనిపించింది. మృతుడి భార్య కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రాజేష్ తెలిపారు.


మృతదేహాన్ని బయటికి తీస్తున్న దృశ్యం

శ్రమించి.. సాధించారు



ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు వారు. తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తు చేసుకుంటూ చదువును ఇష్టంగా మార్చుకున్నారు .కష్టాలకు ఎదురీది మొదటి ప్రయత్నంలోనే గెజిటెడ్ ఉద్యోగాలను సొంతం చేసుకుని ప్రశంశలు అందుకుంటున్నారు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలానికి చెందిన రేణుక, శృశాంత్, రవళి. వారు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలో ప్రతిభను కనబర్చి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారు. రేణుక, శృశాంత్ నీటి పారుదల శాఖలో, రవళి మిషన్‌భగీరథలో విధులు నిర్వర్తించనున్నారు.

-నంగునూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి)

● మొదటి ప్రయత్నంలోనే గెజిటెడ్ ఉద్యోగాలు
● ఏకకాలంగా నంగునూరు మండల యువత

ఉపాధ్యాయుడి కుమార్తెకు ప్రభుత్వోద్యోగం

మండల కేంద్రమైన నంగునూరులోని పేద కుటుంబానికి చెందిన చిప్ప దత్తాద్రి తన చిన్నతనంలో బీడీలు చుడుతూ చదువుకున్నారు. బీడీలు చుడుతూ డిగ్రీ, బీఈడీ చేశారు. పెళ్లి తరువాత తన భార్య భూలక్ష్మితో కలిసి బీడీలు చుట్టి బతికేవారు. కూతురు రవళి పుట్టిన తరువాత జరిగిన డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. టీచర్‌గా పనిచేస్తూనే ఇంటికి వచ్చిన తరువాత ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కేందుకు భార్యతో కలిసి బీడీలు చుట్టేవాడు. తన కూతురు రవళిని ప్రభుత్వ పాఠశాలలో చదివించాడు. నంగునూరు ఉన్నత పాఠశాలలో టెన్త్ చదివిన రవళి తన తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకున్నది. 2011లో నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 552 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. దీంతో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చింది. అక్కడ పీయూసీ(ఇంటర్మీడియేట్), బీటెక్(సివిల్ ఇంజనీరింగ్)చదివింది. 2017లో బీటెక్ పూర్తి చేసిన రవళి టీజీపీఎస్సీ నిర్వంచిన పరీక్షలకు రాసింది. ఇటీవల విడుదల చేసిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరీక్షా ఫలితాల్లో చక్కటి ప్రతిభ కనబరిచారు. మెరిట్ లిస్టు ప్రకారం రవళి మిషన్ భగీరథలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యారు. ఈ నెలాఖరు లోగా ఉన్నతాధికారుల నుంచి నియామకపత్రం అందుకోనున్నారు.



అక్కల స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగానికి..

మగ్దూంపూర్ గ్రామానికి చెందిన బట్టు రాజు, ఉపేంద్రమ్మ దంపతులు గ్రామంలో వ్యవసాయం చేస్తుంటారు. రాజు వ్యవసాయ పనులు లేని సమయంలో ఇంటి నిర్మాణ పనుల్లో మేస్త్రీగా పనిచేస్తూ తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. మగ్దూంపూర్ ఉన్నత పాఠశాలలో చదివిన రాజు పెద్ద కూతురు రమ్య నాలుగేళ్ల కిందట టీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షలో ప్రతిభను చాటి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంపికై నీటిపారుదల శాఖలో పనిచేస్తున్నది. రెండో కూతురు అలేఖ్య బీటెక్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తోంది. శృశాంత్ ఇటీవల టీజీపీఎస్సీ ప్రకటించిన ఫలితాల్లో నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యాడు. మగ్దూంపూర్ ఉన్నత పాఠశాలలో చదివిన శృశాంత్ టెన్త్‌లో9.3 జీపీఏ సాధించాడు. ఇంటర్మీడియేట్‌లో 959 మార్కులు సాధించాడు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న సంగారెడ్డి జిల్లా కందిలోని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్(అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) చదివి 2019 ఉత్తీర్ణులు అయ్యారు. బ్యాంకింగ్ పరీక్షలు రాసి కర్ణాటక బ్యాంకులో క్లర్కుగా ఎంపికయ్యారు. ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్ బ్రాంచీలో పని చేస్తున్నాడు. అక్కల స్ఫూర్తితో, తండ్రి కష్టాన్ని గుర్తుచేసుకుంటూ టీజీపీఎస్సీ పరీక్షలు రాశాడు. మొదటి ప్రయత్నంలోనే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లాలోని నీటిపారుదల శాఖ గజ్వేల్ సర్కిల్‌లో ఏకకాలంగా విధులు నిర్వర్తించనున్నారు.


నియామక పత్రం అందుకుంటున్న మగ్దుంపూర్ గ్రామానికి చెందిన శృశాంత్

సత్తా చాటిన కూలీ బిడ్డ



మగ్దుంపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన బట్టు రేణుక మూడేళ్ల వయసులోనే తండ్రి అయిలయ్య చనిపోయారు. తల్లి రాజవ్వ వ్యవసాయ కూలీగా, బీడీలు చుడుతూ కూతురును పోషించింది. మగ్దుంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నది. టెన్త్‌లో 555 మార్కులు సాధించి మండల ఫస్ట్‌గా నిలిచింది. బాసరలోని ఐఐటీలో పీయూసీ(ఇంటర్), బీటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) పూర్తి చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఈ చదివిన రేణుక ప్రస్తుతం ఐఐటీ హైదరాబాదులో పీహెచ్‌డీ చేస్తున్నారు. ఓవైపు ఉన్నత చదువులు చదువుతూనే టీజీపీఎస్సీ నిర్వహించిన పరీక్షకు హాజరైంది. బట్టు రేణుక మహిళ కేటగిరీలో రాష్ట్ర 4వ ర్యాంక్ సాధించి సత్తా చాటారు. దీంతో నీటి పారుదల శాఖలో ఏకకాలంగా ఎంపికయ్యారు. నంగునూరు మండలం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పోస్టింగ్ పొందారు. సర్కారీ కొలువు సాధించిన రేణుకను గ్రామస్థులు, బంధువులు అభినందించారు. ఏకకాలంగా తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని, ప్రాజెక్టుల ద్వారా నీళ్లను చివరి పంట పొలాల వరకు అందించేందుకు ప్రయత్నిస్తానని బట్టు రేణుక విశ్వాసం వ్యక్తం చేశారు.

చిన్నారిని బలి తీసుకున్న బడి బస్సు

● బస్సు దిగి వెళ్తున్న విద్యార్థిని అదే బస్సు ఢీకొట్టడంతో మృతి
● డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమన్న గ్రామస్థులు.. బస్సు ధ్వంసం


ఘటనా స్థలంలో రోదిస్తున్న తల్లిదండ్రులు, బంధువులు

పెద్దశంకరంపేట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): బస్సు ఢీ కొని విద్యార్థిని మృతి చెందిన సంఘటన పెద్దశంకరంపేట మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామ శివారులో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోయిని చందు, సరిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు. మొదటి కుమార్తె అశ్విని(6) మెదక్‌జిల్లా పెద్దశంకరంపేటలోని సాయి చైతన్య స్కూల్‌లో ఒకటవ తరగతి చదువుతుంది. రోజు మాదిరిగానే బుధవారం పాఠశాల ముగిసిన అనంతరం గ్రామాల్లో పిల్లలను దించేందుకు వెళ్లిన ఆ బడి బస్సు లక్ష్మాపూర్‌లో అశ్విని దించింది. విద్యార్థిని ఎటు వెళ్తుందో గమనించకుండా డ్రైవర్ బస్సు కదిలించడంతో బాలికను ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలపాలైన విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందింది. ఆగ్రహించిన గ్రామస్థులు ఆ బస్సు అద్దాలను ధ్వంసం చేశారు. సంఘటనా స్థలంలో చిన్నారి మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు, బంధువుల రోధనలు మిన్నంటాయి. ఘటన స్థలానికి అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి, పెద్దశంకరంపేట ఎస్‌ఐ శంకర్, ఏఎ్‌సఐ సునీత, పులి, సిబ్బంది చేరుకుని వివరాలు సేకరించారు.

సాగుకు అడ్డుపడుతున్నారని..

● వ్యక్తి ఆత్మహత్యాయత్నం ● అది ఫేక్ సర్టిఫికెట్: అటవీ అధికారులు


అధికారితో వాదనకు దిగిన బాధిత రైతు శ్రీను

కొడిపల్లి, అక్టోబరు(ఆంధ్రజ్యోతి) 23: అటవీ అధికారులు సాగు చేసుకోకుండా అడ్డుపడుతున్నారని ఆరోపిస్తూ ఓ రైతు బుధవారం ఫారెస్టు కార్యాలయం ఎదుట ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని అంతారం జైరాంతండాకు చెందిన బర్మవత్ శ్రీను కుటుంబానికి కన్నారం శివారులోని 92 సర్వే నంబర్‌లో మూడు ఎకరాల భూమికి సంబంధించి గతంలో ప్రభుత్వం పట్టా సర్టిఫికెట్ ఇచ్చిందని అతడు తెలిపాడు. అయినా సాగు చేసేందుకు ఫారెస్టు అధికారులు పెద్ద ఎత్తున డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వకపోతే ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారని ఆరోపించాడు. ఇటీవల ట్రాక్టర్‌ను కూడా సీజ్ చేశారన్నారు. ఇదే విషయమై ఫారెస్టు రెంజ్ డివిజన్ అధికారి రాజమణిని సంప్రదించగా శ్రీనుకు ప్రభుత్వం నుంచి ఎటువంటి భూమి హక్కు పత్రాలు లేవని, ట్రైబల్ వెల్ఫేర్ మెదక్ కార్యాలయంలో వెతికినా ఎటువంటి ఆధారాలు లేవన్నారు. కొంతకాలంగా నకిలీ పట్టా పాసు పుస్తకాలను సృష్టించి వాటిపై తన కుటుంబీకుల ఫొటో అతికించి అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

నేడు వైద్య కళాశాల తరగతులు ప్రారంభం

● విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం
● పది నెలల్లో రూ.45 కోట్లతో పనులు
● మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

మెదక్ అర్బన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని డీపీఆర్వో కార్యాలయంలో జర్నలిస్టులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురువారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభిస్తారన్నారు. మెదక్‌ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఎక్కడ లోపాలున్నాయో గుర్తించి, వాటిని చక్కబెట్టేందుకు సమగ్రా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. రామాయంపేటలో త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కాబోతుందన్నారు. దాదాపు 20 ఎకరాల స్థలంలో అధునాత సౌకర్యాలు కల్పిస్తారన్నారు.

చేరువగా వైద్య విద్య..

మెడికల్ కళాశాల ఏర్పాటుతో పేద విద్యార్థులకు వైద్యవిద్యను చేరువ చేయడంతోపాటు ప్రజలకు మెరుగైన, సత్వర వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలో ప్రభుత్వ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సీటీ స్కాన్ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఇటీవలే సెంట్రల్ మెడికల్ స్టోర్ మంజూరైందని వెల్లడించారు. మెదక్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. జిల్లా కేంద్రంలో ఎకరాల స్థలంలో పెద్ద పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. ఏడుపాయల ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచ ప్రఖ్యాత గాంచిన మెదక్ చర్చి అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తానన్నారు. పోచారం అభయారణ్యంతోపాటు మెదక్ ఖిల్లా అభివృద్ధి కోసం నిధులు చేస్తామన్నారు. అతిపెద్ద అంబేద్కర్, హన్మంతుని, జీసస్ విగ్రహాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. చెరువులను సుందరీకరణ చేపడుతామన్నారు.


మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

పదినెలలలో రూ. 45 కోట్ల నిధులు..

పది నెలల కాలంలో మెదక్ నియోజకవర్గానికి రూ. 45 కోట్ల నిధులు తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక నిధులతో చౌరస్తాల అభివృద్ధితోపాటు మినీ ట్యాంక్ బండ్‌ల సుందరీకరణ పనులు పూర్తి చేస్తామన్నారు. డ్రగ్స్ అండ్ కెమిస్ట్రీ కార్యాలయంతోపాటు కన్సర్‌వేటర్ ఆఫ్ ఫారెస్టు అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయ ఏర్పాటు విషయం సీఎం, మంత్రుల దృష్టి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. తడిసిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు దిగులు చెందదన్నారు. అంతకుముందు ఆయన ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కాంగ్రెస్ నేత బొజ్జపవన్, నాయకులు మహేష్, విశాల్ తదితరులు ఉన్నారు.

గొర్రెల మందను ఢీకొన్న టిప్పర్

● 30 గొర్రెలు మృత్యువాత
● గుమ్మడిదలలో కుక్కలదాడిలో 12 జీవాలు మృతి..

జోగిపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మేత కోసం వెళ్తోన్న గొర్రెల మందను అతివేగంగా వచ్చిన టిప్పర్ లారీ ఢీకొట్టడంతో 30 జీవాలు మృత్యువాత పడిన ఘటన మండలంలోని సంగుపేట శివారులోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్‌పై జరిగింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా కన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన శాకీరప్ప తన గొర్రెల మందను మేపుతూ సంచార జీవనం గడుపుతుంటాడు. శాకీరప్ప బుధవారం తన గొర్రెల మందను సంగుపేట శివారులోని జాతీయ రహదారి పక్కన మేపుతూ, సర్వీసు రోడ్డును దాటిస్తున్నాడు. ఈక్రమంలో, అటుగా వస్తున్న టిప్పర్ లారీని అజాగ్రత్తగా, అతి వేగంగా నడిపిన డ్రైవర్ గొర్రెల మందపైకి పోనిచ్చాడు. ఈ ప్రమాదంలో... సుమారు 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టిప్పర్ చౌటకూర్ మండలం సరాఫ్‌పల్లి గ్రామానికి చెందిన శివరాజ్ గౌడ్ అనే వ్యక్తికి చెందినదిగా గుర్తించారు. శాకీరప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించినట్టు ఎస్‌ఐ పాండు తెలిపారు.

వీధి కుక్కల దాడిలో 12గొర్రెలు..

గుమ్మడిదల, అక్టోబరు (ఆంధ్రజ్యోతి) 23 : మండల కేంద్రంలోని కురుమ సంఘం సమీపంలో ఉన్న తూపతి కృష్ణకు చెందిన గొర్రెల మందపై మంగళవారం అర్ధరాత్రి వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో ఏకంగా 12 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. రూ.1.50లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పాలు పార్టీల నాయకులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వీధి కుక్కల బెడద అరికట్టాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్‌రెడ్డి బాధితుడికి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు.


గుమ్మడిదలలో మృతి చెందిన గొర్రెలను పరిశీలిస్తున్న నాయకులు

బోనస్ ఇవ్వడంలేదని కార్మికుల నిరసన

పుల్‌కల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్నా బోనస్ ఇవ్వడం లేదని, యాజమాన్యం శ్రమదోపిడికి పాల్పడుతున్నదని సీఐటీయూ అందోలు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ ఆరోపించారు. పుల్కల్ మండలం ఎస్.ఇటిక్యాల గ్రామ శివారులోని ఎంఎస్ ఇండస్ట్రీస్ ఎదుట బుధవారం ఆందోళన చేస్తున్న కార్మికులకు ఆయన మద్దతు ప్రకటించారు. కార్మికులు అధిక సంఖ్యలో విధులను బహిష్కరించి దాదాపుగా 9 గంటల పాటు పరిశ్రమ ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.

నాణ్యమైన విద్యను అందించాలి

● సంగారెడ్డి విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు

నాగల్‌గిద్ద, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సంగారెడ్డి విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. నాగల్‌గిద్ద ప్రాథమిక, ఉన్నత, కస్తూర్బా, మనూరు మండలం పుల్‌కుర్తి కస్తూర్బా, గురుకుల పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఉపాధ్యాయులు మరుగుదొడ్ల సమస్యను డీఈవో దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. అనంతరం నాగల్‌గిద్ద జడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. ఆయన వెంట పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రమేష్, ప్రధానోపాధ్యాయులు రవీందర్, బాపుశెట్టి, ఉపాధ్యాయులు సంగమేశ్వర్, లింగమేశ్వర్, తదితరులు ఉన్నారు.

సిర్గాపూర్ మండల ప్రత్యేకాధికారిగా బాధ్యతలు..

కల్హేర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : సిర్గాపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టాలని సిర్గాపూర్ మండల ప్రత్యేకాధికారి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. సిర్గాపూర్ మండల ప్రత్యేకాధికారిగా ఆయన బుధవారం ఎంపీపీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం అభివృద్ధి పనులపై పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుచూ గ్రామాల్లో పారిశుధ్య పనులు పక్కాగా అమలు చేయాలన్నారు. తాగునీటి సరఫరా, ఉపాధి హామీ, బీసీ కులగణన, నర్సరీల ఏర్పాటుపై శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంపీఈవో బ్రహ్మం, ఈజీఎస్ ఏపీవో బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.


మనూరు మండలం పుల్‌కుర్తి కస్తూర్బాలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో వెంకటేశ్వర్లు

విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం తగదు

● ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు

మెదక్ అర్బన్ /సంగారెడ్డి రూరల్ అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవిష్యత్‌తో సర్కార్ చెలగాటం ఆడొద్దని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి దినకర్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తురెడ్డి మండిపడ్డారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టారు. లోనికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో గేటు ముందు బైఠాయించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27లోగా బకాయిలు విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి హైదరాబాద్‌ను దిబ్బంధనం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మా సమస్యల పరిష్కారానికి కేసీఆర్ చొరవ చూపాలి

● మల్లన్నసాగర్ భూనిర్వాసితుల డిమాండ్


మాట్లాడుతున్న మల్లన్నసాగర్ భూ నిర్వాసితులు

గజ్వేల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : భూనిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కేసీఆర్ చొరవ చూపాలని, లేనిపక్షంలో ఆయన ఫాంహౌజ్ ముట్టడిస్తామని మల్లన్నసాగర్ భూనిర్వాసితులు హెచ్చరించారు. గజ్వేల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నివాసంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. తమ సమస్యల గురించి గతంలో మాజీమంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి పచ్చటి పంటలు పండే పొలాలను లాక్కుని నిందలను కాంగ్రెస్‌పై మోపడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో మాటే మాట్లాడని హరీశ్‌రావు ఇప్పుడు దేశంలోనే ఎక్కడా లేని విధంగా నష్టపరిహారం ఇచ్చామని, అద్భుతమైన కాలనీలను నిర్మించామని చెప్పడం దురదృష్టమన్నారు. నిర్వాసితుల గ్రామాల పేరుతో దోచుకున్న లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామాలను బలవంతంగా ఖాళీ చేయించిన నాటి ప్రభుత్వం దారి ఖర్చులకు రూ.50 వేలు ఇచ్చామనడం సిగ్గు చేటన్నారు. మూసీకి, మల్లన్నసాగర్‌కు ముడిపెట్టి రాజకీయాలు చేయడం సరికాదన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉన్న కేసీఆర్, హరీశ్‌రావు, ప్రతాప్‌రెడ్డి తమ సమస్యలు పట్టించుకోకుండా ఇష్టారీతిన మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. తమ సమస్యల పరిష్కారానికి కేసీఆర్ ముందుకు వస్తే స్వాగతిస్తామని అన్నారు. వారివెంట గజ్వేల్ ఏఎంసీ డైరెక్టర్ నర్సింహరెడ్డి తదితరులున్నారు.

హత్నూర కాంగ్రెస్‌లో అంతర్మథనం

నామినేటెడ్ పదవులు దక్కడం లేదని ఆవేదన

సంగారెడ్డి జిల్లాలో చేరడమే శాపమా..?

హత్నూర, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అనేక ఏళ్లగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని పని చేస్తున్న నాయకులకు నామినేటెడ్ పదవుల్లో చోటు దక్కడం లేదని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతర్మథనం పడుతున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టున్న హత్నూర మండలం నేడు నామినేటెడ్ పదవులు దక్కకపోవడంతో నిరాశనిస్పృహలకు గురవుతున్నారు. హత్నూర మండలం నుంచి దివంగత పీసీసీ రాష్ట్ర నాయకులు మచ్చ వాసుదేవరావు, ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు అయ్యవారి అశ్వరయ్యలు వంటి ముఖ్య నాయకులు హత్నూర మండలం నుంచి ప్రాతినిధ్యం వహించిన వారే. అయితే తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం పేరుతో జిల్లా, మండలాల విభజన కారణంగా, నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు మెదక్ జిల్లా పరిధిలోకి వెళ్లగా, కేవలం హత్నూర మండలం సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉండడంతో ఆ జిల్లాలో చేరిపోయింది. కొంత మేరకు పరిపాలన పరంగా బాగానే ఉన్నా, రాజకీయంగా మాత్రం ఇక్కడి నాయకులు ఇక్కట్ల పాలవుతున్నారు. రాజకీయ పార్టీ పదవులతో పాటు, అర్హతలు ఉన్న ఎలాంటి నామినేటెడ్ పదవులకు నోచుకోలేక పోతున్నారు. ఇక పార్టీ కోసం ఎంత కష్టపడినా ప్రయోజనం ఉండదేమోనన్న నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. పార్టీ ఆది నాయకత్వం నామినేటెడ్ పదవుల్లో హత్నూర మండలానికి సముచిత స్థానం కల్పించాలని కోరుతున్నారు.

క్రైం కార్నర్

పురుగులమందు తాగి యువకుడి ఆత్మహత్య

మద్దూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఓ యువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మద్దూరు మండలం లద్నూరులో బుధవారం చోటుచేసుకున్నది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పూల రాజు (20) రోజువారీలాగే వ్యవసాయపనులకు వెళ్లాడు. అతడు మధ్యాహ్నం వ్యవసాయ బావి వద్ద పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబసభ్యులు కుటుంబసభ్యులు స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడి ఆరోగ్యం విషమించడంతో మరణించాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

లింగాపూర్‌లో యువతి అదృశ్యం


శ్రావణి

తొగుట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): తొగుట మండలం లింగాపూర్‌కు చెందిన చిలువేరు శ్రావణి (19) ఈ నెల 22న ఇంట్లో నుంచి కనపడకుండా పోయినట్లు కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవికాంత్‌రావు తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత

గజ్వేల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న 15 ఫోన్లను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించినట్లు గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ సైదా తెలిపారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం బాధితులకు ఫోన్లను అదనపు ఇన్‌స్పెక్టర్ ముత్యంరాజు, ఎస్‌ఐ యాదగిరిరెడ్డితో కలసి అందజేశారు.

డ్రంకన్ డ్రైవ్‌లో జరిమానా

సిద్దిపేట క్రైం, అక్టోబరు 23: సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తన సిబ్బందితో గతంలో వివిధ ప్రదేశాల్లో నిర్వహించిన వాహన తనిఖీల్లో ఏడుగురు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని బుధవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరుపరచగా విచారణ చేసి 7 మందికి రూ.15,500 జరిమానా విధించారు.

అంబులెన్స్ లేక అష్టకష్టాలు!?

- అత్యవసర సమయాల్లో పక్క మండలాలపై ఆధారపడాల్సిందే
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- మంత్రి పొన్నం దృష్టి సారించాలని వేడుకోలు



అక్కన్నపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

అక్కన్నపేట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రమాదాలు సంభవించినప్పుడు, మరే ఇతర అనారోగ్య కారణాలు, అకస్మాత్తుగా గుండె నొప్పి ఎదురై అత్యవసర వైద్యం అవసరమైన పరిస్థితుల్లో గుర్తొచ్చేది 108 అంబులెన్స్. ఈ వాహనాలను అత్యవసర చికిత్సల కోసం మెరుగైన వైద్యం అందించేందుకు తీసుకెళ్లేందుకు ప్రతీ మండల కేంద్రానికి ఒకటి చొప్పున వైద్య ఆరోగ్యశాఖ కేటాయించింది. ఈ నేపథ్యంలో అక్కన్నపేట మండలం ఏర్పటై ఎనిమిది సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు 108 అంబులెన్స్ వాహనం కేటాయించలేదు.

ఎనిమిది ఏళ్లుగా ఎదురుచూపే..

అక్కన్నపేట మండలం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నది. మండలంలో 31 గ్రామపంచాయతీలు, 60కి పైగా గిరిజన తండాలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా దాదాపు 33 వేల జనాభా ఉంది. ఈ గ్రామాల్లో ఏదైనా ప్రమాదం సంభవించినా, అనారోగ్య కారణాలతో ఆసుపత్రికి వెళ్లాలన్న ఇక్కడ 108 అంబులెన్స్ వాహనం అందుబాటులో లేదు. ఇలాంటి పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కోసం వెళ్లాలంటే ఇతర మండలాల నుంచి 108 అంబులెన్స్ వాహనం రావాల్సిందే. ఇటీవల అక్కన్నపేట మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు గిరిజన మహిళలు మృతి చెందగా ఒక్కరికి తీవ్ర గాయాలయ్యాయి. సమయానికి 108 అంబులెన్స్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆందోళనలు చేపట్టినా కేటాయించలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని గిరిజన తండాలు, శివారు పల్లెల్లో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సమయానికి రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించి వెంటనే 108 అంబులెన్స్ వాహనం కేటాయించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

108 సదుపాయం కల్పించాలి



108 అంబులెన్స్ లేక అత్యవసర సమయాల్లో అనేక ఇబ్బందులు పడుతున్నాం. మండలం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అంబులెన్స్ కేటాయించలేదు. మండల ప్రజలకు మెరుగైన వైద్యం అందాలంటే మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి వెంటనే 108 అంబులెన్స్ కేటాయించేలా చూడాలి.

- రామంచ మహేందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు, అక్కన్నపేట

కార్యచరణ లేకుండా కొనుగోలు కేంద్రాలు

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి


దుబ్బాక: దుంపలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దుబ్బాక, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): వరి కోతలు మొదలై, ధాన్యం కల్లాల నుంచి వస్తుంటే, ఎలాంటి కార్యాచరణ లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. మండలంలోని దుంపలపల్లి, చెల్లాపూర్, రఘోత్తంపల్లి, దర్మాజీపేట గ్రామాలల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఇప్పటివరకు గన్నిబ్యాగులను కూడా సమకూర్చలేదన్నారు. గోదాంలు యాసంగి ధాన్యంతోనే నిండిపోయాయన్నారు.

మాకు నీళ్లివ్వకుండా హైదరాబాద్‌కా?

మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం దుబ్బాక ప్రజల త్యాగాలతో జరిగిందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలకు, రైతులకు నీళ్లు ఇవ్వకుండా హైదరాబాద్‌కు తరలించుకు వెళ్తే తాము సహించబోమన్నారు. ఆయన వెంట ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనితారెడ్డి, వైస్‌చైర్మన్ సుగుణబాలకిషన్, కౌన్సిలర్‌లు ఇల్లెందుల శ్రీనివాస్, దేవలక్ష్మి, రవీందర్‌రెడ్డి, ఆర్.రాజమౌళి, ఎల్లారెడ్డి, అధికం బాలకిషన్‌గౌడ్, రామస్వామిగౌడ్, అధికారులున్నారు ఉన్నారు.

- మిరుదొడ్డి: మిరుదొడ్డి, అక్బర్‌పేట - భూంపల్లి మండలల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.
- బెజ్జంకి: మండలంలోని దేవక్కపల్లి, వడ్లూరు, గూడెం, లక్ష్మీపూర్, దాచారం గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణతో కలిసి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ


సిద్దిపేట రూరల్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పూజల హరికృష్ణ

సిద్దిపేట రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ కోరారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లిలో బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

- రాయపోల్: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అధికారులు, ఐకేపీ సిబ్బంది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండలంలోని తిమ్మకపల్లిలో ఏపీఎం కిషన్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే అనాజీపూర్, మంతూరు, కొత్తపల్లి, చిన్నమాసాన్‌పల్లి, లింగారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఆయా గ్రామాలకు చెందిన సిబ్బంది కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.
- చేర్యాల: మండలంలోని పోతిరెడ్డిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి రజిత ప్రారంభించారు.
- చిన్నకోడూరు: మండలంలోని మైలారం, ఎల్లాయిపల్లి, రంగాయిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ జయలక్ష్మి, ఏపీఎం ఆంజనేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జున్, సీసీలు, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, సీఏలు, వీవోఏలు, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.
- నంగునూరు: మండలంలోని ఖాతా, గట్లమల్యాల, అంక్షాపూర్, ముండ్రాయి, రాజగోపాల్ పేట, రాంపూర్, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం మహిపాల్, ఎంపీడీవో లక్ష్మప్ప, తహసీల్దార్ సరిత ప్రారంభించారు.

కొమ్మలు అడ్డువస్తున్నాయని.. బస్సు రద్దు

రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరిగాయని, అవి బస్సుకు తాకుతున్నాయని ఆర్టీసీ అధికారులు ఆ దారిలో వెళ్లే బస్సును రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూళిమిట్ట, లింగాపూర్ బస్సు ఉదయం 6.30కు నంగునూరు నుంచి నాగరాజుపల్లి జాలపల్లి, లింగాపూర్ వరకు వెళ్తుంది. మళ్లీ తిరుగు ప్రయాణంలో లింగాపూర్ నుంచి వివిధ గ్రామాల మీదుగా నంగునూరు చేరుకుంటుంది. ఘణపురం, ఖాతా, గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడంతో అవి బస్సుకు తాకుతున్నాయనే కారణంతో బస్సును ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. పెగిగిన చెట్ల కొమ్మలను నరికివేసి, బస్సును తిరిగి ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.

- నంగనూరు


బస్సు రద్దు కావడంతో ఘణపురం నుంచి అక్కేన్నపల్లి ఆదర్శ పాఠశాలకు నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు


ఖాతా, ఘనపురం గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా పెరిగిన కొమ్మలు

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య

గజ్వేల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): గజ్వేల్ పట్టణంలో అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లను ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందని ద్రాక్షగా మారాయన్నారు. పదిహేనేళ్ల క్రితం సర్వే నిర్వహించి ఇళ్ల పట్టాలు ఇచ్చారని, వాటిని రద్దు చేసిన మరలా జీప్లస్‌వన్ పద్ధతిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించాలన్నారు. కానీ ఇప్పటివరకు నిరుపేదలకు ఇళ్లను ఇవ్వలేదని, నిరుపేదలకు ఇవ్వాల్సిన ఇళ్లల్లో మల్లన్నసాగర్ భూనిర్వాసితులు ఉంటున్నారన్నారు. ఆయనవెంట సీపీఎం మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి, నాయకులు మనోజ్‌కుమార్, నరసింహులు తదితరులున్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా ఉంటేనే జిల్లాకు పేరు

- జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి


మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి

దుబ్బాక, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): గ్రామాలు స్వచ్ఛగ్రామాలుగా, సమస్యలు లేని గ్రామాలుగా ఉంటేనే జిల్లాకు మంచిపేరు వస్తుందని, అది పంచాయతీ కార్యదర్శుల చేతుల్లోనే ఉంటుదని జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి అన్నారు. దుబ్బాకలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన దుబ్బాక, తొగుట, మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండలాల గ్రామకార్యదర్శులతో సమీక్ష సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా కార్యదర్శులు చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరశర్మతో పాటు పలు మండలాల ఎంపీడీవోలు, కార్యదర్శులున్నారు.

గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన చైర్మన్

దుబ్బాక, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): దుబ్బాకలోని స్థానిక డిగ్రీ కళాశాల తాత్కాలిక భవనంలో ఉన్న గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి తనిఖీ చేశారు. గ్రంథాలయ నిర్మాణం కోసం గత ప్రభుత్వం రెండు కోట్లు మంజూరు చేస్తే, ఆ నిధులు ప్రస్తుతం రద్దయ్యాని పాఠకులు తెలిపారు. తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని లింగమూర్తి తెలిపారు.

మహిళా శక్తి అంశాలపై అవగాహన

హుస్నాబాద్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల్లోని గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు, వీవోఏలకు మహిళా శక్తి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి డీఆర్డీవో జయదేవ్ ఆర్య, అదనపు డీఆర్డీవో మధుసూదన్, డీపీఎంలు విద్యాసాగర్, కరుణాకర్, రాజయ్య, ఏపీఎంలు శ్రీనివాస్, తిరుపతి, బిక్షపతి, మమత, వాణి, శారద తదితరులు హాజరైయ్యారు.

'ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి'

హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6 వేల కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయి ఉందని, కానీ ప్రభుత్వం తూతూమంత్రంగా కేవలం రూ. 1500 కోట్లు మాత్రమే విడుదల చేసిందని నాయకుల మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని ఆఫీసు రోడ్డులో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్‌గౌడ్, హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వెల్దండి సంతోష్, గాదాసు రాంప్రసాద్, కన్నోజు చొక్కాచారి, వరియోగుల అనంతస్వామి, రాజేందర్, మునిగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చేర్యాల విద్యార్థి

చేర్యాల, అక్టోబరు 23, (ఆంధ్రజ్యోతి): చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థి కర్రోల్ల చరణ్ అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరచి మెదక్ జిల్లా జట్టులో స్థానం పొందాడు. ఈ మేరకు బుధవారం ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపకులు చరణ్‌ను అభినందించారు. త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో చరణ్ పాల్గొననున్నాడు.

'రహదారిపై స్టాపర్స్ ఏర్పాటు చేయాలి'

గజ్వేల్ రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలోని రాయవరం రోడ్డు వద్ద స్టాపర్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మదునాల శ్రీనివాస్ బుధవారం కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మదునాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్ఐ సానుకూలంగా స్పందించి స్టాపర్స్‌ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

'ఆశా'ల సమస్యలను పరిష్కరించాలి

- బీఆర్టీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

సిద్దిపేట అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ బీఆర్టీయూ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లోపలికి చొచ్చుకు పోవడానికి ప్రయత్నించిన ఆశ కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడంతో స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం బీఆర్టీయూ రాష్ట్ర నాయకుడు మంచే నర్సింహులు మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. జిల్లా వైద్యాధికారులు ఫోన్‌లో ఆశా వర్కర్లతో మాట్లాడి మీ సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడంతో ఆశా వర్కర్ల నిరసన విరమించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి కనకవ్వ, బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి నరసింహులు, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, బీడీ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శోభన్, నంగునూరు మండల అధ్యక్షుడు సిద్దేశ్వర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశాలు

గోస పట్టదా?

5వ పేజీ తరువాయి..

పలువురు లబ్ధిదారులకు అందాల్సిన ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా అధికారులు పెండింగ్‌లో పెట్టారు. సిద్దిపేట డివిజన్ పరిధిలోని తొగుట మండలానికి చెందిన ఆయా గ్రామాల భూ నిర్వాసితులకు దాదాపు 500లకు పైగా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు ఇప్పటివరకు వారికి సంబంధించిన స్థలాల హద్దులను చూపించకపోవడం పెద్ద సమస్యగా మారింది. ఈ విషయాన్ని వేములఘాట్‌కు చెందిన పలువురు భూనిర్వాసితులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో రిజిస్ట్రేషన్‌లను నిలిపివేసినట్లు తెలుస్తోంది. అటు ప్రభుత్వం నిధులు ఇవ్వక ప్యాకేజీలు అందక, ఇటు అధికారులు రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో ప్లాట్లు అందక భూ నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 500పైగా రిజిస్ట్రేషన్లు చేసిన ప్లాట్ల హద్దులు చూపడంతో పాటు 60ఏళ్ల పైబడిన వారికి కోర్టు తీర్పు ప్రకారం న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. ఇక ఆరు నెలలుగా తమకు ఇవ్వాల్సిన ప్లాట్లను లేదా ప్యాకేజీని ఇస్తే తమ అవసరాలు తీరేవని నిర్వాసితులు వాపోతున్నారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి మల్లన్న సాగర్ భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తాం

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

చిన్నకోడూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ చిన్నకోడూరు మండలం చెల్కలపల్లి గ్రామస్థులు ఎల్లాయిపల్లి శివారులోని అదనపు టీఎంసీ పంప్ హౌజ్ వద్ద చేపట్టిన ఆందోళన బుధవారం కూడా కొనసాగింది. ఈ విషయమై మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయంలో గ్రామానికి చెందిన పలువురు వినతి పత్రం అందజేశారు. సాయంత్రం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి గ్రామంలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామస్థులు తెలిపిన సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. దీంతో వారు ఆందోళన విరమించారు. ఆయనవెంట ఇరిగేషన్ ఈఈ గోపాలకృష్ణ, డీఈ రవీందర్, ఏఈఈ ఖాజా, ఎస్ఐ బాలకృష్ణ ఉన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

- మెదక్ ఎంపీ రఘునందన్‌రావు


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్‌రావు

నంగునూరు, అక్టోబరు 23 : బీజేపీ సభ్యత్వ నమోదుకు దేశవ్యాప్తంగా విశేష స్పందన వస్తున్నదని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్‌రావు పేర్కొన్నారు. నంగునూరు మండలంశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడారు. సభ్యత్వ నమోదులో మెదక్ పార్లమెంటు మొదటి స్థానంలో ఉండేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి సభ్యత్వ నమోదును పెంచాలని తెలిపారు. అనంతరం నంగునూరు బస్టాండ్ నుంచి ప్రధాన రోడ్‌పై కార్యకర్తతో కలసి నడుచుకుంటు సభ్యత నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చౌడ్‌చర్ల వెంకట్ రాంరెడ్డి, సీనియర్ నాయకుడు చొప్పదండి విద్యాసాగర్, జిల్లా నాయకులు వల్లపురెడ్డి రజానికర్‌రెడ్డి, ఉపేందర్, విభీషన్‌రెడ్డి, పేరాల తిరుపతిరావు, పప్పు సురేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, తుపాకుల నరేష్ పాల్గొన్నారు.

- ములుగు: దేశ ప్రజల సంక్షేమం కోసమే ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనిచేస్తున్నారని సిద్దిపేట జిల్లా బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి రాగుల కిరణ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ములుగు మండలం జప్తిసింగాయపల్లిలో బుధవారం బూత్ అధ్యక్షుడు ఉప్పల అరవింద్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. సభ్యత్వ నమోదులో జిల్లా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.
- తొగుట: మండలంలోని లింగాపూర్ నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో మెదక్ ఎంపీ రఘునందన్‌రావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో తొగుట మండల ప్రజలు పాడి పంటలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విభిషన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కంకణాల నర్సింహులు, మండల ఉపాధ్యక్షుడు స్వామిరెడ్డి తదితరలు పాల్గొన్నారు.

'పది నెలల్లో కోహెడకు రూ 50 కోట్ల నిధులు'

- కోహెడ కాంగ్రెస్ నాయకులు

కోహెడ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కోహెడ మండలానికి పది నెలల్లో రూ 50 కోట్ల నిధులను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంజురు చేసి అభివృద్ధి పనులు చేస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కోహెడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఇంకా అభివృద్ధి చేయడం లేదని ప్రతిపక్ష నాయకులు విమర్శించడం పద్ధతి కాదన్నారు. బీఆర్ఎస్ నాయకులు మంత్రి ఏం పనులు చేయలేదంటూ సోషల్ మీడియాలో పోస్టులు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అన్ని రకాలుగా కోహెడ మండలాన్ని అభివృద్ధి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత ప్రతిపక్ష పార్టీలకు లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, పార్టీ శ్రేణులు దొమ్మాట జగన్‌రెడ్డి, బోయిని జయరాజ్, బి తిరుపతిరెడ్డి, బందెల బాలకిషన్, ముంజ తిరుపతి, సుదర్శన్‌రెడ్డి, నారాయణగౌడ్, అబ్దుల్ రఫీ, వెంకటస్వామి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి

- జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

చేర్యాల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): చేర్యాల రెవెన్యూ డివిజన్ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తానని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రెవెన్యూ డివిజన్ జేఏసీ నాయకులు బుధవారం చేర్యాలలో కొమ్మూరిని కలిసి వినతిపత్రం అందించారు. బీఆర్ఎస్ హయాంలో రాజకీయ స్వలాభాలకోసం చేర్యాలను చిన్నాభిన్నం చేయడంతో అస్థిత్వం కోల్పోయిందని, రెవెన్యూ డివిజన్‌కు అవకాశం ఉన్నా పట్టించుకోకుండా ప్రజలను ముప్పు తిప్పలు పెట్టారని ఆరోపించారు. దీంతో కొమ్మూరి సానుకూలంగా స్పందించి మాట్లాడారు. తాను పదవిలో ఉన్నా, లేకున్నా చేర్యాల బిడ్డగా అందరికీ అందుబాటులో ఉండి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకున్నానని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రెవెన్యూ డివిజన సాకారం చేసేలా చర్యలు తీసుకుంటానన్నారు.